# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం I జనవరి 2024 8 పేజీలు


## రాజన్న సేవలో హైకోర్టు జడ్జి భాస్కర్ రెడ్డి



2లో...

# సరికొత్త ఆశలతో..2024

## నూతన సంవత్సరంలోకి



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** కొత్త సంవత్సరం వేళ యువత కొత్త లక్ష్యాల వైపు అడుగులు ప్రారంభించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 2023కి వీడ్కోలు పలుకుతూ 2024కి ప్రజలు సరికొత్త ఆశలతో ఘన స్వాగతం పలికారు. ఆదివారం అర్ధరాత్రి వరకు యువత ఆడిపాడుతూ సరిగ్గా 12 గంటలు దాటగానే ఒకరికి ఒకరు కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మహిళలు తమ ఇళ్ల ముందు వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి. పట్టణ ప్రాంతాల్లో వైన్ షాపులు, బార్‌లు, రెస్టారెంట్‌లు కిక్కిరిసిపోయాయి. పలు చోట్ల డీజేలు సైతం ఏర్పాటు చేసి చిన్నా పెద్ద తేడా లేకుండా చిందేశారు.

# సందిగ్ధంలో నర్సింగ్ విద్యార్థుల భవితవ్యం

### కొలిక్కిరాని బీఎస్సీ నర్సింగ్ మేనేజ్‌మెంట్ కేటగిరి సీట్ల భర్తీ

2లో..

- నీట్ అర్హత నిబంధనను తొలగించాలని అభ్యర్థన
- కన్వీనర్,మేనేజ్‌మెంట్ కేటగిరిలకు ఒకే రకమైన నిబంధనలు వర్తింపజేయాలని విన్నపం
- కేఎన్ఆర్ యూనివర్సిటీ నిర్ణయంపై ఆధారపడ్డ విద్యార్థుల భవిష్యత్తు
- ఐఎన్‌సీ నిబంధనలు పాటిస్తే సమస్య పరిష్కారం



**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త :** బీఎస్సీ (నర్సింగ్) కోర్సులో మేనేజర్‌మెంట్ కేటగిరికి చెందిన సీట్ల భర్తీ ఇంకా ఒక కొలిక్కిరాలేదు. దీంతో ఏమి తోచని అయోమయం స్థితిలో బీఎస్సీ (నర్సింగ్) విద్యార్థులు కొట్టుమిట్టాడుతున్నారు. ఈ కోర్సులో సుమారు 3 వేల సీట్లు ఖాళీగా ఉండగా అడ్మిషన్ నియామకాలను సడలించాలని తెలంగాణ నర్సింగ్ విద్యార్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. బీఎస్సీ (ఎన్) కోర్సులో కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ నందు 3వేల సీట్లు నింపబడలేదని, ఖాళీగా ఉన్నాయని, కన్వీనర్ కేటగిరిలో 500ల సీట్లు, మేనేజ్‌మెంట్ కేటగిరిలో 2500ల సీట్లు ఖాళీగా ఉన్నాయని, కన్వీనర్ కేటగిరి, మేనేజ్‌మెంట్ కేటగిరి బీఎస్సీ (నర్సింగ్) ప్రవేశంలో ఒకే రకమైన ప్రవేశ నియమాలను వర్తింపజేయాలనే నిబంధనలను సడలించాలని విద్యార్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## 2023 యాసంగి పంటల కోసం ఎల్ఎండి రిజర్వాయర్ నుండి నీరు విడుదల

- రైతులకు ఇబ్బంది కలగకుండా కార్యాచరణ
- ఆరు కోట్లకు పైబడిన మంది మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించారు
- విడతల వారీగా 1,050 బస్సులను కొంటాం
- జంట నగరాల కోసం 500 జిల్లాలకు 500 బస్సులు
- రేషన్ కార్డు లేని వారు కూడా ఆరు గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకోవచ్చు
- ఏ సమస్య ఉన్న దరఖాస్తు చేసుకోండి
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



2లో...

**కరీంనగర్, ప్రభాతవార్త:** వ్యవసాయానికి, పొలాలకు వరి, ఆరుతడి పంటలకు నిరాటంకంగా నీటిన అందిస్తామని, ఆరుతడి పంటలకు రైతులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ అన్నారు. ఆదివారం యాసంగి 2023-24 కొరకు ప్రొఫెసర్ జి.వి.సుధాకర్ రావు లోయర్ డ్యామ్ నుండి ప్రధాన కాలువ(దిగువ మానేరు) ద్వారా మంత్రి నీటిని జిల్లా కలెక్టర్, మానకొండూరు ఎమ్మెల్యేతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులంటేనే కాంగ్రెస్ అని, కాంగ్రెస్ అంటేనే రైతు అని అన్నారు.

# 2023 యాసంగి పంటల కోసం ఎల్ఎండి రిజర్వాయర్ నుండి నీరు విడుదల





మొదటి పేజీ తురువాయి..

ప్రజలు కోరుకున్న మార్పు రావాలని 2023 సంవత్సరమును మార్పుకు నాందిగా, స్ఫూర్తిగా తీసుకొని 2024 సంవత్సరంలో శుభప్రదంగా జరగాలని, రైతు బాగంటేనే దేశం బాగుంటుందని అన్నారు. ఎల్ఎండి నీటి సామర్థ్యం 24 టీఎంసీ అని ప్రస్తుతం రిజర్వాయర్‌లో నీటి నిల్వ 19.646 ఉందని, మీట్ మానేర్ 22 టీఎంసీ నీటి సామర్థ్యం అని, తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వడంతోపాటు వ్యవసాయ రంగానికి, ఆరుతడి పంటలకు నిరాటంకంగా నీటిని అందించడం జరుగుతుందన్నారు. ఎస్ఆర్ఎస్పి 146 కిలోమీటర్లు సూర్యాపేట 284 కిలోమీటర్లు 346 వరకు 3.98 లక్షల ఎకరాలకు నీటిని పారకం చేయడం జరుగుతుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి అన్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా కారు జన రూపొందించాలని అధికారులకు సూచించారు. రైతులు నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకొని వాణిజ్య పంటలు, ఆరుతడి పంటలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి తెలిపారు. నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. ప్రజాపాలన అభయహస్తం ఆరు గ్యారెంటీల దరఖాస్తులలో రేషన్ కార్డు లేనివారి దరఖాస్తులను కూడా తీసుకుంటామని, ఎక్కడ కూడా దరఖాస్తులను తిరస్కరించారని, ఏ సమస్య ఉన్న దరఖాస్తు చేసుకోవాలని మంత్రి సూచించారు. ఆరు గ్యారెంటీలలో ఒకటైన మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 48 గంటల్లోనే అమలు చేయడం జరిగిందని ఇప్పటివరకు 6 కోట్ల మందికి పైబడి మహిళలు బస్సులలో 0 టికెట్‌పై ఉచితంగా ప్రయాణం చేశారన్నారు. నూతనంగా 1050 బస్సులను విడతల వారీగా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. జంట నగరాల కోసం 500 జిల్లాల కోసం 500 బస్సులను కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రద్దీని నియంత్రించడానికి అదనంగా బస్సులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని, మెరుగైన పాలన అందించడం కోసం సలహాలు సూచనలు ఇచ్చిన స్వీకరిస్తుందన్నారు. ప్రగతి భవన్‌ను ప్రజా భవనంగా మార్చడం జరిగిందని, నూతన సంవత్సరంలో అన్ని శుభ పరిణామాలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఈఎంసీ శంకర్, ఎస్ఈ శివకుమార్, ఈఈ నాగభూషణం, ఆర్డిఓ మహేశ్వర్, తహసిల్దార్‌లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సందిగ్ధంలో నర్సింగ్ విద్యార్థుల భవితవ్యం

మొదటి పేజీ తురువాయి..

తెలంగాణ రాష్ట్రంలో సుమారు 112 నర్సింగ్ కళాశాలలో ఉండగా 6500ల మంది విద్యార్థులు బీఎస్సీ నర్సింగ్ విద్యను అభ్యసిస్తున్నారు. ఇందులో 21 ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలు 1500ల మంది విద్యార్థులకు కన్వీనర్ కేటగిరిలో విద్యార్థులకు ప్రవేశం కలదు. ప్రైవేట్ అన్ ఎయిడెడ్ నర్సింగ్ కళాశాలలు 91 ఉన్నాయి. వాటిలో 5వేల మంది విద్యార్థులకు ప్రవేశం కలదు. అందులో 3 వేల మంది కన్వీనర్ కేటగిరి, 2500ల మందికి మేనేజ్‌మెంట్ కేటగిరిలో ప్రవేశం కలదు. ప్రభుత్వ/ ప్రైవేటు కళాశాలల్లో మొత్తంగా 500 కన్వీనర్ కేటగిరి సీట్లు, 2500 మేనేజ్‌మెంట్ సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఇండియన్ నర్సింగ్ నిబంధనల ప్రకారం కన్వీనర్ మేనేజ్‌మెంట్ కేటగిరి రెండింటికి ఒకే రకమైన విధానంతో విద్యార్థులకు ఎంసెట్ అర్హతతో జీవో పర్సెంటైల్‌తో చేర్చుకోవడానికి అర్హత కల్పిస్తూ సర్క్యులర్ జారీ చేసింది. అయితే కాళోజీ నారాయణ హెల్త్ విశ్వ విద్యాలయం వరంగల్ మాత్రం కన్వీనర్ కేటగిరికి ఎంసెట్ క్వాలిఫైడ్ జీరో పర్సెంట్ అర్హత కల్పిస్తూ మేనేజ్‌మెంట్ కేటగిరికి నీట్ పరీక్షలో అర్హత సాధించాలని నిబంధనలను ప్రవేశ పెట్టింది. ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ నిబంధనలను కేఎన్ఆర్ యూనివర్సిటీని పాటించడం లేదని, కావున మేనేజ్‌మెంట్ కేటగిరిలో 2వేల సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆవేదన చెందుతున్నారు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, పంజాబ్, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలు అడ్మిషన్ (ప్రవేశ) ప్రమాణాలు సడలించి నర్సింగ్ విద్యార్థులకు ప్రవేశం కల్పించారు. కేఎన్ఆర్ హెల్త్ యూనివర్సిటీ గత 10 సంత్సరాలుగా ఇంటర్మీడియట్ పరీక్షల ర్యాంకు ఆధారంగా విద్యార్థులకు బీఎస్సీ నర్సింగ్ చదవడానికి అర్హత కల్పించారు. కావున ఎంసెట్ అర్హత పొందిన విద్యార్థులకు జీరో పర్సెంటైల్ ఆధారంగా మేనేజ్‌మెంట్, కన్వీనర్ కేటగిరిలకు అర్హత కల్పించాలని, భర్తీ కాని సీట్లను ఇంటర్మీడియట్ మార్కుల ఆధారంగా ప్రవేశానికి అర్హత కల్పించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని, కేఎన్ఆర్ యూనివర్సిటీ అధికారులను విద్యార్థులు కోరుతున్నారు. దీని వలన 3వేల మంది విద్యార్థులకు తగిన న్యాయం జరుగుతుందని, ఈ విద్యాసంవత్సరం నష్టపోకుండా కాపాడాలని నర్సింగ్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అభ్యర్థిస్తున్నారు.

# పచ్చునూర్ ప్రజల రుణం తీర్చుకుంటా

**-దళితులందరికీ ఇండ్ల మంజూరు**
**-మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**

మానకొండూర్, ప్రభాతవార్త :





నేను పుట్టిన పచ్చునూర్ గ్రామానికి, ప్రజలకు జీవితకారం రుణపడి ఉంటానని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గెలుపొందిన మొదటిసారి తన స్వగ్రామమైన పచ్చునూర్ గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లికి గ్రామస్తులు, దళితులు, కాంగ్రెస్ నేతలు ఘనస్వాగతం పలికి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రాహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రామంలోని గ్రామ దేవతలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దళిత కాలనీలో తిరుగుతూ కాలనీ ప్రజలను ప్రేమగా పలకరిస్తూ ఆప్యాయంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన స్వగ్రామమైన పచ్చునూర్ గ్రామంలో నుండి 20ఏళ్ల క్రితం రాజకీయ ప్రస్థానం మొదలైందని, గ్రామ, నియోజకవర్గ ప్రజలకు చేసిన సేవలను గుర్తించి జరిగిన ఎన్నికల్లో భారీ మెజార్టీతో ఎమ్మెల్యే గా గెలిపించారని ఆనందం వ్యక్తం చేశారు. జరిగిన ఎన్నికల్లో మండలంలోనే పచ్చునూర్ గ్రామంలో తనకు అధిక మెజార్టీ ఓట్లు వచ్చాయని నాపై చూపిన ఆధరభిమానాన్ని మరువలేనన్నారు. గ్రామంలోని అర్హులైన దళితులందరికీ ప్రతి కుటంబానికి ఇండ్లు మంజూరు చేసి కట్టిస్తానని, గ్రామంలో గుడిసెలు లేని కాలనీగా అభివృద్ధి చేస్తానన్నారు. పచ్చునూర్ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడం ఖాయమన్నారు. అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లిని గ్రామ సర్పంచ్ వసంతవీరయ్య, దళిత నేతలు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీంద్రచారీ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కనకం అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్, ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, రామిడి తిరుపతి, ఎంపీటీసీ చలిగంటి సంపత్, గసిగంటి సంపత్, రామిడి తిరుమల్‌రెడ్డి, మర్రి ఓదెలు, గోపు శ్రీనివాస్‌రెడ్డి, రామిడి శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సేవలో హైకోర్టు జడ్జి భాస్కర్ రెడ్డి



**వేములవాడ, ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని ఆదివారం హైకోర్టు జడ్జి భాస్కర్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయంలోకి చేరుకున్న జడ్జికి జిల్లా జడ్జి ప్రేమలత, జూనియర్ సివిల్ జడ్జి ప్రవీణ్ పూల మొక్క అందించి, స్వాగతం పలికారు. స్వామివారికి మొక్కులు చెల్లించుకొని గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దర్శన అనంతరం స్వామివారి కల్యాణ మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం ఇవ్వగా అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ నాగేంద్ర చారి, సిఐ కరుణాకర్, ఆలయ అధికారులు, తహశీల్దార్ పాల్గొన్నారు.

## గంభీరావుపేట మండలంలో
# డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు




**గంభీరావుపేట, ప్రభాతవార్త:** నూతన సంవత్సర వేడుకలు పరస్కరించుకుని గంభీరావుపేట మండలంలో ఏలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ఆదివారం రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ చర్యలు చేపట్టారు. ఎస్సై మహేష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది దారిన వెళ్లే ప్రతీ వాహనాన్ని ఆపి వాహనచోదకులను డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఎవ్వరు కాని మద్యం సేవించి వాహనాలను నడుపవద్దని, వేడుకలను ఇంటీ వద్దనే నిర్వహించుకోవాలని దారిన వెళ్లే వారికి సూచించారు. వాహనాల తనిఖీలో ఎస్సైతో పాటు పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. నిబంధనలు అతీక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

మానకొండూర్, ప్రభాతవార్త :



మాన కొండూర్ నియోజక వర్గం ప్రజలకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంల్లి సత్యనా రాయణ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ కొత్త సంవత్సరం లో నియోజక వర్గ ప్రజలందరికీ మంచి జరగాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

# మతి భ్రమించి మాట్లాడుతుండు...

- విలీన గ్రామాల ప్రజలకు కెటిఆర్ క్షమాపణ చెప్పాలి
- వస్త్ర పరిశ్రమకు పూర్వ వైభవం తెస్తాం
- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ కెకె మహేందర్ రెడ్డి

సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 31, ప్రభాతవార్త ః




అధికారం కోల్పోయి మతి భ్రమించి కెటిఆర్ మాట్లాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విలీన గ్రామాల ప్రజలు అనేక ఆందోళనలు నిర్వహించినా పట్టించుకోకుండ ఇక్కడ ఉన్న అనుచరుల మాటలు విని ఏడు గ్రామాలను సిరిసిల్ల మున్సిపల్‌లో విలీనం చేశారని చెప్పారు. చాల మంది గ్రామాల ప్రజలు విలీనం వద్దంటూ కోర్టుకు వెల్లి స్టే తెచ్చినా వెకెట్ చేయించి బలవంతంగా ప్రజల అబిప్రాయాలకు వ్యతిరేకంగా మున్సిపల్‌లో కలిపారని వివరించారు. ఈ గ్రామాల ప్రజలు ఉపాది హామీ పథకం కోల్పోయి ఉపాది కోల్పోయారని తెలిపారు. వీటన్నింటికి కెటిఆర్ ఎలాంటి క్షమాపణ చెప్పకుండ ఎన్నికల ముందు కెకె హామీ ఇచ్చిండని మున్సిపాలిటీలో తీర్మాణాన్ని చేయిస్తే చిత్తశుద్ది చాటుకున్నట్లు కాదన్నారు. ఎన్నికల్లో బాగంగా హామీ ఇచ్చామని తాను ఓడిపోయినప్పటికి అధికారంలో ఉన్నామని ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామని తెలిపారు. విలీన గ్రామాల తీర్మాణంతో పాటు మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతిపై తీర్మాణం చేస్తే బాగుండేదని ఎద్దెవా చేశారు. ఆరు గ్యారంటీలను తమ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఆటోవాల సమస్యలను పరిష్కరిస్తామని తప్ప కుండ ఏడాదికి 12 వేలు ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణంతో రద్దీ పెరిగిందని అవసరాలను అనుగుణంగా బస్సులను పెంచుతామని రవాణా శాఖ మంత్రి చెప్పడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ నాయకుల మాటలు ప్రజలు పట్టించుకునే పరిస్థితిలో లేరని తెలిపారు. కెటిఆర్ అధికారంలో ఉన్నపుడు ఎందుకు గ్రామ పంచాయితీలుగా మార్చలేదని కెకె ప్రశ్నించారు. పాలిస్టర్, కాటన్ పరిశ్రమను, కార్మికులను ఆదుకుంటూ సిరిసిల్లకు పూర్వ వైభవం తెస్తామని తెలిపారు. అధికారంలో ఉండగా బతుకమ్మ చీరల డబ్బులు కెటిఆర్ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. రాజకీయంగా వాడుకోవడానికి బిల్లుల పేరుతో వ్యాపారులను బ్లాక్ మెయిల్ చేసి ఓట్లు దండుకోవడానికి ప్రయత్నించాడని ద్వజమెత్తారు. సిరిసిల్ల ప్రాంతంలోని పద్మశాలీ బిడ్డలపై ప్రేమ ఉంటే డబ్బులను ఎందు ఇవ్వలేదో తెలుపాలని డిమాండ్ చేశారు. 200 యూనిట్ల గురించి ఎలాంటి ఆందోళన వద్దని అర్హులందరికి అమలు చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ అభివృద్ధికి కెటిఆర్ సలహాలు ఇవ్వాలని కోరుతున్నా చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. తమది ప్రజా పాలన అని గడీల పాలన కాదని తెలిపారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు అందరికి సమ న్యాయం చేశామని తెలిపారు. కెటిఆర్ ఎన్నికల్లో అక్రమాల ద్వారా గెలిచారని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పడి కొద్ది రోజులు కాలేదని బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి అక్రమాలతో తెలంగాణ రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని మండిపడ్డారు. మంచి సలహాలు ఇస్తే స్వీకరిస్తామని చిల్లర విషయాలు మానుకోవాలని కెటిఆర్‌కు హితవు పలికారు. పదవులు పోగానే మతి భ్రమించి మాట్లాడవద్దన్నారు. ఈ సమావేశంలో పట్టణ అద్యక్షుడు చొప్పదండి ప్రకాష్, , నాయకులు మ్యాన ప్రసాద్, ఆకునూరి బాలరాజు, గడ్డం నర్సయ్య, వైద్య శివప్రసాద్, ఎల్లె లక్ష్మినారాయణ, గొనె ఎల్లప్ప, మహ్మద్ ముస్తాపా, దుబాల వెంకటేశం, స్వర్గం రాజు, తంగళపల్లి మండల అద్యక్షులు టోని తదితరులు పాల్గొన్నారు.

**- కెకె సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన చేరాల శ్రీనివాస్**

బిఆర్ఎస్ నాయకులు చేరాల శ్రీనివాస్ కెకె సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. శ్రీనివాస్‌కు పట్టణ అద్యక్షులు చొప్పదండి ప్రకాష్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# రుద్రంగిలో ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే

రుదర్ంగి ప్రభాతవార్త :

రుద్రంగి మండల కేంద్రంలోని లక్ష్మీ నరసిహ స్వామి, అయ్యప్ప, పెద్దమ్మతల్లి, వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయాల్లో కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని స్వామివారిని వేడుకోవడం జరిగిందన్నారు. త్వరలోనే మండలంలోని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అనంతరం రుద్రంగి ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులను శాలువతో ఘనంగా సత్కరించి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తర్రె ప్రభలతమనోహర్, నాయకులు బైరి గంగమల్లయ్య, మోహన్‌రెడ్డి, గడ్డం శ్రీనివాస్, ఇప్ప మహేష్, అభిలాష్, యాదయ్య,



లచ్చిరెడ్డి, నారాయణ, గంగాధర్, వెంకటేష్, మనోజ్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎస్ఐ శ్రీధర్

ఓదెల, ప్రభాత వార్త:



సదాశయ ఫౌండేషన్ గత 15 సంవత్సరాలుగా అవయవ, శరీర, నేత్రదానాలతో పాటు ఇతర అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న క్రమంలో ఆదివారం సదాశయ ఫౌండేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో ఓదెల రామాలయం లో ఉదయం 10 గంటల నుండి పిల్లల, నవజాత శిశువుల ప్రత్యేక నిపుణులు డాక్టర్ జి. ప్రవీణ్ (ఎంబిబిఎస్ గాంధీ) ఎండి, (పిడియాట్రిక్) ఏఎమ్‌సి, పిజిపిఎస (బూస్టమ్ యూనివర్సిటీ) శ్రీకృష్ణ పిల్లల హస్పటల్ జమ్మికుంట వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో అవసరమైన మందులను ఉచితంగా ఇచ్చి రక్త పరీక్షలు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వచ్చిన పోత్కపల్లి ఎస్ఐ శ్రీధర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ..... ఓదెలలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ పిల్లల హస్పటల్ డాక్టర్ జి. ప్రవీణ్ బృందానికి అవయవ శరీర నేత్రదానంతో పాటు పర్యావరణ పరిరక్షణ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న సదాశయ ఫౌండేషన్ ఓదెల డాక్టర్ భీష్మాచారి బృందానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఉప సర్పంచ్ కుమార్, అర్ఎంపి అధ్యక్షులు తిరుపతి, కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ సతీష్, సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, బసంత నగర్ ప్రతినిధి కనకయ్య, ఓదెల ప్రతినిధులు డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ వేణు, బి. సంతోష్, కె. మల్లేశం, కె. వెంకటేశ్వర్లు, కె. ప్రసాద్, యం. సారంగం, డా. నిఖిల్, జె. నవీన్, శ్రీకృష్ణ హస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్లు సత్యం, రాజేందర్, పిఆర్ఓ శ్యాం తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల వార్త



# రుద్రంగి ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

రుదర్ంగి ప్రభాతవార్త :



రుద్రంగి ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గంను ఆదివారం క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రెస్‌క్లబ్ నూతన అధ్యక్షుడిగా నంద్యాడపు అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా కూర్మచాలం సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా పోగుల మోహన్, కోశాధికారిగా తుమ్మనపెల్లి శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు క్లబ్ సభ్యులు తెలిపారు. సందర్భంగా నూతన అధ్యక్షుడు నంద్యాడపు అంజయ్య మాట్లాడుతూ ప్రజల, పాత్రికేయల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి ప్రెస్‌క్లబ్ సభ్యులు దేశవేణి ధర్మేష్, బింగిశెట్టి వెంకటేష్, ఎలిగేటి సూర్యకిరణ్, సుడిగెపు పరుశురాం, ఎలిగేటి ప్రదీప్, పడాల రమణ, పత్తిపాక నగరాజులు ఉన్నారు.

# రత్నాపూర్‌లో గీత కార్మికునికి తీవ్ర గాయాలు

రామగిరి-ప్రభాతవార్త



మండలంలోని రత్నాపూర్ గ్రామంలో తాటి చెట్టు నుండి పడి ముక్కెర లక్ష్మణ్ గౌడ్(40) అనే గీత కార్మికునికి తీవ్ర గాయాలయ్యాయి. ఆదివారం ఉదయం తాటి చెట్టు ఎక్కి కళ్ళు గీస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు మోకు జారి చెట్టు పైనుండి కింద పడ్డాడు. తీవ్ర గాయా లతో ఉన్న అతన్ని ఆ పక్కనే ఉన్న గీత కార్మికులు కెక్కర్ల సమ్మయ్య గౌడ్, ముక్కెర ఓదెలు గౌడ్, పొలం వద్ద పని చేసుకుంటున్న రైతులు జక్కుల రాజయ్య, మేకల రవి, పొనకంటి రాజయ్య లు గమనించి అతన్ని హాస్పిటల్ కు తరలించారు. గీత కార్మికుడు గోదావరిఖని సర్కారు దవాఖానాలో చికిత్స పొందుతున్నాడు. ప్రభుత్వ పరంగా ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని సర్పంచ్ పల్లె ప్రతిమ, ఎంపీటీసి, ఉప సర్పంచ్ కోరారు.

# రేండ్ల సనత్‌ను సన్మానించిన బీజేపి నాయకులు

రామగిరి-ప్రభాతవార్త

ప్రముఖ పారిశ్రామిక వేత్త, బీజేపి సీనియర్ నాయకులు, 2018 మంథని నియోజకవర్గ బీజేపి ఎంఎల్ఎ కాంటెస్టెడ్ అభ్యర్థి రేండ్ల సనత్ కుమార్ ఆదివారం మంచిర్యాల్ లో జరిగిన పలు వివాహ కార్యక్రామాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన బీజేపి జిల్లా నాయకులు ఆకుల శశికుమార్, మాజీ రామగిరి మండల ప్రదాన కార్యదర్శి బండి రంజిత్ కుమార్, మరపెల్లి శ్రీనివాస్, ఆకుల కుమార్, చెన్నూరి రమేష్, ఒడ్నాల మహేష్, మిరాల రాజు.



# వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**- ఎస్ఐ మహేందర్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి పట్టణ, మండల ప్రజలు డిసెంబర్ 31 వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పెద్దపల్లి ఎస్ఐ మహేందర్ సూచించారు. శృతి మించి ప్రవర్తించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సారి 31 వేడుకలను ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఇంటి వద్దనే ఆనందంగా గడుపుకోవాలని తెలిపారు. డిసెంబర్ 31 నాటు రాత్రి తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించి భద్రత, ప్రమాద నష్ట నివారణ దృష్ట్యా పోలీసు వారి తరపున సూచనలు చేశారు. మహిళలు, పిల్లలు త్వరగా ఇళ్లకు చేరుకోవాలని, రాత్రి పూట బయట తిరిగి అవస్థలు పడవద్దని, ఎవరన్న అసభ్యంగా ప్రవర్తిస్తే వెంటనే 100కు కాల్ చేసి చెప్పాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, అలా నడిపే వ్యక్తుల గురించి డివిజన్ వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్‌లు నిర్వహించి కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అధిక వేగంతో వాహనాలు నడపటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపవద్దని, మైనర్ యువకులకు బైక్‌లు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరుగవచ్చని, తల్లిదండ్రులు మైనర్ యువకులకు బైక్‌లు ఇవ్వవద్దని, పట్టుబడితే వాహనం ఇచ్చిన వారి మీద కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని, అధిక శబ్దాలను చేస్తూ అజాగ్రత్తగా వాహనాలు నడపరాదని, గుంపులు గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తూ తిరగడం, వాహనాలతో ర్యాలీగా వెళ్లడం చేయరాదని అన్నారు. ఒంటి గంట తరువాత అనవసరంగా బయట వాహనాల మీద తిరిగితే, వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, పోలీసు శాఖ తీసుకునే ముందస్తు రక్షణ చర్యలకు ప్రజలు సంపూర్ణ సహాయ, సహకారాలు అందించాలని కోరారు.

## ఎస్‌జిఎఫ్ హ్యాండ్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు రాఘవాపూర్ విద్యార్థుల ఎంపిక

పెద్దపల్లి, ప్రభాతవార్త.

జనవరి 01, 2024 నుంచి జనవరి 03, 2024 మహబూబ్ నగర్‌లో జరుగబోయే హ్యాండ్ బాల్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు జెడ్పిహెచ్ఎస్ రాఘవాపూర్ విద్యార్థులు హ్యాండ్ బాల్ రాష్ట్ర స్థాయి అండర్ 17 క్రీడా పోటీలకు ఎంపికైన సందర్భంగా జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.హను మంతు విద్యార్థులకు బహుమతి ఇస్తూ అభినందించారు. ఎంపికైన క్రీడాకారులు దూలం వైష్ణవి, తిరుమల, హాసిని, 10వ తరగతి విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల పిఇటి డాక్టర్ వేల్పుల సురేందర్ తెలపడం జరిగింది. విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు యు.రమేష్, లక్ష్మీప్రసన్న, రవత్ సుల్తానా, టి.శ్రీనివాస్, కె.రాజు, కె.శ్రీకర్, సిహెచ్.జయలక్ష్మి, సిఆర్‌పి శ్రీలత, మాలశ్రీ, సుజన్య, తల్లిదండ్రులు దూలం సంపత్, తిరుమల, లింగమూర్తి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



## పెద్దపల్లి ఎమ్మెల్యేకు ఘన సన్మానం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావును పెద్దపల్లి జిల్లా అఖిల గాండ్ల తిలకుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. స్థానిక సిరి పంక్షన్ హాల్‌లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుకు శాలువాలు కప్పి పూలబొకేలు అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి నియోజక వర్గంలోని అఖిల గాండ్ల సంక్షేమ సంఘానికి అన్ని రకాలుగా సహాయ, సహకారాలతోపాటు అఖిల గాండ్ల సంక్షేమ సంఘం అభ్యున్నతికి అన్ని విధాల సహాయ, సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, అఖిల గాండ్ల తిలకుల సంక్షేమ సంఘం నాయకులు, మహిళలు, యువకులు తదితరులున్నారు.

## ఎలక్ట్రానిక్ మీడియా ఎన్నికలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని ప్రెస్‌క్లబ్ అనుబంధంగా కొనసాగుతున్న ఎలక్ట్రానిక్ మీడియా ఎన్నికలు ప్రెస్‌క్లబ్ ఆడిటోరియంలో అధ్యక్షులు పూదరి కుమార్ సారథ్యంలో ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. సభ్యుల అభిప్రాయం మేరకు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బైరం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా మామిడి సత్యనారాయణ, కోశాధికారిగా మిక్కిలి శ్రీనివాస్ ఎన్నిక అయ్యారు. ఉపాధ్యక్షులుగా ఆవుల కృష్ణ, చందుపట్ల తిరుపతి రెడ్డి, సహాయ కార్యదర్శిగా జాన్ సుందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఆకునూరి రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికకు సహకరించిన సభ్యులందరికీ కొత్త కమిటీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్‌మాజీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దొబ్బెల చంద్రశేఖర్, ఆరెల్లి కుమార్‌తోపాటు ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

## పుస్తె మట్టెల వితరణ

ముస్తాబాద్, ప్రభాతవార్త.





ముస్తాబాద్ మండలం సేవాలాల్ తండా గ్రామంలో ధరాం సోత్ రాజవ్వకి కీ।।శే శంకర్ నాయక్ దంపతుల కూతురు నిర్మల వివాహానికి అండగా పుస్తె మట్టెలను ముస్తాబాద్ ఎంపిపి జనగామ శరత రావు ఆదివారం అందజేశారు. పుస్తె మట్టెలను వధువు తల్లిదండ్రులకు వారి నివాసం వద్ద సర్పంచ్ శ్రీనివాస్ నాయక్, నాగుల శ్రీనివాస్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కట్టబాపు రావు, రెడ్డి నాయక్, నర్సింహులు నాయక్, పంతులు నాయక్, బిఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు బద్దిపడగ నందు, గున్నాల రాజ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. బాధిత కుటుంబ సభ్యులు ఎంపిపి జనగామ శరత్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ఎంపిపి జనగామ శరత్ రావు తెలిపారు.

## పోగొట్టుకున్న సెల్ అందజేసిన ఎస్సై

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండలం నారాయణపల్లె గ్రామానికి చెందిన అన్నం మధుకర్ జూలపల్లి నుండి వచ్చే దారిలో సెల్‌ఫోన్ పోగొట్టుకున్నారు. జూలపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సిఈఐఆర్ పోర్టల్ ద్వారా వివరాలు నమోదు చేసుకొని గుర్తించిన ఫోనును జూలపల్లి ఎస్సై ఏ.వెంకటకృష్ణ బాధితునికి అందజేశారు. సెల్ ఫోన్లు పోగొట్టుకున్న దొంగతనానికి గురైన పోర్టల్ ద్వారా గుర్తించి అందజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని సెల్ ఫోన్లు పోగొట్టుకున్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# పెద్దపల్లి వార్త

## సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 యైటింక్లయిన్‌కాలనీ సివిక్ జోన్‌లో రామగిరి మధునమ్మ అధ్యక్షతన ఐఎఫ్‌టియు అనుబంధ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం ఆదివారం జరిగింది. యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్ పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలోని అన్ని విభాగాలలో పని చేస్తున్న 30వేల మంది సింగరేణి కాంట్రాక్టు కార్మికులు చాలీచాలని వేతనాలతో బతుకును వెల్లదీస్తున్నారని, కానీ గత ప్రభుత్వంలో కెసిఆర్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరిస్తానని చెప్పి పదేళ్లలో ఏనాడూ పట్టించుకోలేదని అన్నారు. తాజాగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం 22వ జీవోను గెజిట్ చేసి సింగరేణి కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని, హైపవర్ కమిటీ వేతనాలు, సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, 20శాతం బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. జాతీయ పండుగలకు సెలవులు, అలవెన్సులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెంటనే దీనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాజీపేట రాజేశ్వరీ, నాగరాజు, ఈ.లింగయ్య, ప్రకాష్, వాణి, సామి, నరేష్ తదితరులున్నారు.

## మల్లికార్జున స్వామి దర్శించుకున్న చల్మెడ

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో కొలువుదీరిన శ్రీ మోహినికుంట మల్లికార్జున స్వామిని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక



వర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీ నర్సింహ రావు ఆదివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి జాతర కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణాన్ని పట్నాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనర్సింహ రావు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రావల్లి గంగాధర్, నాయకులు మ్యాకల ఎల్లయ్య, ఏనుగుల శ్రీనివాస్, తిప్పని శ్రీనివాస్, పొన్నాల శ్రీనివాస రావు, మారాటి మల్లిక్, శ్రావణ్, అబ్రహం తదితరులున్నారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఎంపిపి బైరగోని లావణ్య భర్త రమేష్‌ను పరామర్శించారు.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ఘన స్వాగతం

చందుర్తి, ప్రభాతవార్త.



ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదివారం చందుర్తి మండలం సనుగుల గ్రామాన్ని సందర్శించగా, గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రామిని సాయి, ఏగోలపు శ్రీనివాస్, ముస్కు ముకుంద రెడ్డి, నాగయ్య గౌడ్, అనిల్, ఏగోలపు అంజయ్య, బొంత సురేందర్ రావు,పృథ్వీ రాజు, రాధారపు రాజు, ఒద్యారపు వేణు తదితరులు పుష్ప గుచ్ఛ మిచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ స్థానిక గోవిందరాజుల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

# రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైన కోరా జాన్సన్ విద్యార్థులు



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ఈనెల 30వ తేదీన జగిత్యాల జిల్లా గొల్లకోటలో జరిగిన 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 17 బాలికల విభాగంలో హ్యాండ్ బాల్ గేమ్ కరీంనగర్ జిల్లాకు చెందిన కోరా జాన్సన్ విద్యార్థులు యోగేశ్వరి, రాగిణి పాల్గొన్నారు. తగిన పోటీని ఇచ్చి జే.యోగేశ్వరి రెండవ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికయింది. దీనికి పాఠశాల యాజమాన్యం చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, హరికృష్ణ, సంతోష్ రెడ్డిలు, విద్యార్థిని పుష్పగుచ్ఛం మెమొంటో ఇచ్చి సత్కరించారు. పాఠశాల డైరెక్టర్లు సింహాచలం హరికృష్ణ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో కూడా పాల్గొనాలని, ఆటలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని, మా కోరా జాన్సన్ విద్యార్థులు ప్రతిరోజు ఆటల్లో శిక్షణ తీసుకుని తగిన శ్రమను కనబరుస్తూ చదువులో, ఆట్లో ముందుంటున్నారని, విద్యార్థుల అభివృద్ధే మా సంస్థ లక్ష్యం అని, వారికి అన్ని విధాలా సధుపాయాలు కల్పించటంలో ఎపుడు ముందుంటామని, విద్యార్థులను అన్ని రంగాలల్లో ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. తగిణ శిక్షణ ఇస్తున్న పీఈటీ దుర్గరాజుని, విద్యార్థులని ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు డైరెక్టర్ సంతోష్ రెడ్డి అభినందనలు తెలియజేశారు.




## 2024 అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి

### - 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు
### - ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా ప్రజలకు, విద్యార్థులకు, యువకులకు 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ 2024 సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగుల నింపాలని, అందరూ అనుకున్న లక్ష్యాలను సాధించాలని, పాలక ప్రభుత్వాలు ప్రజల సమస్యల పరిష్కారనికై కృషి చేయాలని, విద్యార్థి, యువకులకి, అండగా ప్రభుత్వాలు ఉండాలని, నిరుద్యోగ యువత అంత ఎంతో ఆసక్తిగా ఎదురుచుస్తున్న ఖాళీగా ఉద్యోగాల భర్తీకీ నోటిఫికేషన్లు వేసి ఉద్యోగాల భర్తీ చేయాలని ఈ సంవత్సరం ప్రతి ఒక్కరికీ మంచి జరగాలని, అందరూ తమ తమ రంగాలలో ముందుకు వెళ్ళాలని మణికంఠ రెడ్డి ఆకాంక్షించారు.

# పారమిత విద్యాసంస్థలలో కన్నుల పండుగగా నూతనసంవత్సర వేడుకలు



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ నగరంలోని పారమిత విద్యాసంస్థలలో నూతన సంవత్సర వేడుకలు కన్నులపండుగగా జరిగాయి. విద్యార్థులచే ప్రదర్శించబడిన నృత్యాలు, గీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి. గడిచిన సంవత్సరంలో జరిగిన జ్ఞాపకాలకు వీడోన్కలు పలుకుతూ, రాబోయే నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ నిర్వహించిన వేడుకలు అందరినీ మంత్రముగ్దులను చేశాయి. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ అనూకర్ రావు, రశ్మిత, ప్రసూన, వియుఎం ప్రసాద్, వినోద్ రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహతా, బాలాజీ, ప్రశాంత్, కవిత ప్రసాద్, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యువతీ వివాహానికి ఆర్థిక సహాయం



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రేకులపల్లి విజయ జన్మదినం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ రంగ నాయక పెద్దపల్లి ఆర్థిక సహకారంతో పెద్దపల్లి మండలం ముత్తారం గ్రామానికి చెందిన బాలసాని సౌజన్య వివాహానికి పుస్తె మట్టెల కోసం రూ.15వేల నగదు, పెళ్లి చీర అందించారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ జైపాల్ రెడ్డి, ఆర్‌సి శోక్ కుమార్, జెడ్‌సి శశాంక, క్లబ్ అధ్యక్షులు కరుణాకర్, సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు అవోక్, తిరుపతి రెడ్డి, మధూకర్ రెడ్డి, సంపత్, మోహన్, మురళీకృష్ణ, లక్ష్మణ్, నాగరాజు, శ్రీదర్, కోటేశ్వర్ తదితరులున్నారు.

# పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం



**కోరుట్ల, ప్రభాతవార్త:** పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి తమ తెలంగాణ పెన్షనర్స్ ఆధ్వర్యంలో రాజీలేని పోరాటం చేస్తామని అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్‌కుమార్ అన్నారు. డివిజన్ కేంద్రంలో తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ శాఖ 2024టేబుల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యులకు ఇన్సురెన్స్ సౌకర్యం కల్పించాలని నిర్ణయం తీసుకున్నామని, టీ ఉద్యోగుల జేఏసీ అనుబంధంగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన అసోసియేషన్ తమదేనన్నారు. శనివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి తమ సమస్యలను వివరించగా సానుకూలంగా స్పందించారన్నారు. అనంతరం లైఫ్ సర్టిఫికేట్ టీయాప్ పోలియోలో ఆ ండ్రాయిడ్ ఫోన్‌లో నమోదుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పెన్షనర్స్ అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి గంటేడి రాజ్‌కుమార్, కోశాధికారి నల్ల లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు సైపొద్దీన్, లక్ష్మీకాంతం, రాజయ్య, మురళి, సాజిద్అలీ, శ్రీరాములు, గంగారాం, పలు మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించిన
# గంగపుత్ర సంఘం సభ్యులు



**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాసును ఆదివారం గంగపుత్ర సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు. గణపతులను సమస్యలను ఎమ్మెల్యేకు తెలిపారు. గంగపుత్రుల సమస్యలన్ని పరిష్కరిస్తానని ఎమ్మెల్యే చెప్పారు. సమస్యలను విని స్పందించి, పరిష్కరిస్తానని చెప్పడంతో ఎమ్మెల్యేకు గంగపుత్ర సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ముస్తాబాద్‌లో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



**ముస్తాబాద్, ప్రభాతవార్త:** ముస్తాబాద్ మండల పరిధిలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను ఎస్ఐ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పలు చోట్ల ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ వాహనాలు, ఆటోలు, కార్లు, టూవీలర్స్ వాహనదారులను ఆపి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి, వాహనాలకు సంబంధించిన పత్రాలను తనిఖీ చేసి తగు జాగ్రత్తలు సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుపడ్డ వారిపై చట్టప్రకారం పలు సెక్షన్‌ల కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎస్ఐ శేఖర్ రెడ్డితోపాటు సిబ్బంది ఉన్నారు.

# దేశ భద్రతలో 38 ఏండ్ల సేవలు

### - పంజాబ్ సరిహద్దుల్లో ఎస్సైగా పదవి విరమణ

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** భారత దేశ సరిహద్దుల్లో 38 ఏండ్లుగా సైనికుడిగా సేవలందించి పంజాబ్ సరిహద్దుల్లో మండలానికి చెందిన ఒక సైనికుడు ఎస్సైగా ఆదివారం పదవి విరమణ చేశారు. వివరాల్లోకి వెళ్తే గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన ఒలాద్రి మల్లారెడ్డి సామాన్య రైతు కుటుంబంలో ఒలాద్రి నర్సారెడ్డి-అనసూయ దంపతులకు 12 డిసెంబర్ 1963లో జన్మించారు. మల్లారెడ్డి ఇంటర్ పూర్తికాగానే 22 ఏండ్ల వయసులో బీఎస్ఎఫ్ (సరిహద్దు భద్రతా దళం)లో చేరారు. దేశ సరిహద్దు రాష్ట్రాలైన రాజస్థాన్, కశ్మీర్, గుజరాత్, పంజాబ్ రాష్ట్రాల్లోని సరిహద్దుల్లో గడ్డ కట్టే చలిలో 39 ఏండ్లుగా వివిధ హోదాల్లో దేశ రక్షణకు సేవలందించారు. కార్గిల్ యుద్ధంలో పాల్గొని మువ్వన్నెల పతాకాన్ని రెపరెపలాడించారు. పంజాబ్ సరిహద్దులో ఎస్సైగా బాధ్యతలు నిర్వరిస్తూ పదవి విరమణ చేశారు. పదవి విరమణ అనంతరం సొంత గ్రామమయిన ముచ్చర్లకు విచ్చేస్తునందున కుటుంబసభ్యులు, బంధుమిత్రులతో పాటు గ్రామ సర్పంచ్ తేజావత్ రజిత, ఎంపీటీసీ సభ్యురాలు వంగ స్వప్నలతో పాటు పలువురు గ్రామస్థులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. దేశం నాకేమిచ్చిందని కాకుండా మా ఊరి బిడ్డ 38 ఏండ్లుగా దేశానికి రక్షణగా నిలబడి సేవలందించారని తామంతా గర్వంగా చెప్పుకునేలా మల్లారెడ్డి సేవలందించారని ఈ సందర్భంగా గ్రామస్థులు పేర్కొన్నారు. పిల్లల కంటే దేశ సేవయే గొప్పదిగా భావించి క్రమశిక్షణకు మారుపేరుగా విలువలకు కట్టుబడి బాధ్యతలు నిర్వర్తించారని కొనియాడారు.



## నంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాల పట్టివేత

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** మెట్‌పల్లి పట్టణంలో నెంబర్ ప్లేట్ లేని 25 ద్విచక్ర వాహనాలను వాహనాల తనిఖీల్లో పట్టుకుని సీజ్ చేసినట్లు మెట్‌పల్లి ఎస్సై చిరంజీవి ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా అట్టి వాహనాలను తగు చర్యల నిమిత్తం కోరుట్ల రవాణా శాఖ అధికారికి అప్పగించనున్నట్లు తెలిపారు.

# కన్నుల పండుగగా గణపతి, సుబ్రహ్మణ్యం, అయ్యప్పస్వామికి పూజలు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో కాంగ్రెస్ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు ఆదివారం పడిపూజ వైభంగా నిర్వహించారు. కేరళ మళయాళ తాంత్రి సంజీవన్ నంబుద్రి తాంత్రిక విధానంలో గణపతి, సుబ్రహ్మణ్యం, శంకు, దివ్యపదునెట్టబడి పూజలు చేసి అయ్యప్ప స్వామి వారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామి వారికి అష్టోత్తరపూజలు నిర్వహించారు. అనంతరం 18మెట్లు వెలిగించి నక్షత్ర హారతి ఇచ్చారు. స్వాముల భజన కీర్తనలు అలరించాయి. స్వామియే శరణం అయ్యప్ప, స్వామి శరణం అయ్యప్ప...స్వామి శరణం అయ్యప్ప అంటూ వేటతుల్లి ఆడారు. అనంతరం భిక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, కాంగ్రెస్ నాయకులు దుద్దిల శ్రీనివాస్, జెట్టి లింగం, అల్లూరి మహేంధర్‌రెడ్డి, బెజ్జారపు శ్రీనివాస్, గురుస్వాములు మంత్రి అంజయ్య, గంగుల వివేక్, ప్రవీణ్, రమేష్, అంకతి భరత్, రుత్త నారాయణ, మారుతి, కోట బుచ్చి గంగాధర్, చింతల నారాయణ, కూన గోవర్ధన్, చౌడల సంజీవ్, హరీస్, లక్ష్మణ్, రాము, నరేంధర్, కూన రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# శబరిమలకు బయలుదేరిన శ్రీఅయ్యప్పస్వాములు

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో ఉదయం 5గంటలకు శ్రీకంఠేశ్వర సేవాసమితి గురుస్వామి సాయిరాంగోపాల్ ఆధ్వర్యంలో సుమారు 15మంది అయ్యప్పస్వాములు ఆదివారం ఇరుముడి కట్టుకొని శబరిమల యాత్రకు బయలుదేరారు. ఈ సందర్భంగా ఆలయంలో శ్రీఅయ్యప్పస్వామి మూలవిరాట్లు పంచామృతాభిషేకాలు, అభిషేకార్చనలు, ఫల, పుష్ప అభిషేకాలు చేపట్టారు. శ్రీఅయ్యప్పస్వామి ఆలయ గౌరవాధ్యక్షుడు చిదురాల నారాయణ గురుస్వామి అయ్యప్పస్వాములకు ఇరుమడిలు కట్టించి, క్షేమంగా బయలుదేరి శ్రీఅయ్యప్పస్వామిని దర్శించుకొని ఆనందంగా తిరిగి రావాలని దీవించారు. అనంతరం స్వాములకు, భక్తులకు తీం ్థప్రసాదాలు అందజేశారు. 15మంది అయ్యప్పస్వాముల వెంట పట్టణంతో పాటూ పలు మండలాలకు చెందిన 20మందికి పైగా భక్తులు ఆర్టీసీ బస్సులో వరంగల్‌కు చేరుకొని రైలు ద్వారా శబరిమలకు తరలివెళ్లారు.



# రామయ్య అక్షింతలతో ఊరేగింపు

ముస్తాబాద్, ప్రభాతవార్త.



ముస్తాబాద్ మండలం మొర్రాయిపల్లి గ్రామంలో పుణ్య స్థలం అయోధ్య రామ మందిరం నుంచి వచ్చిన అక్షింతలను గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో ముస్తాబాద్ హనుమాన్ దేవాయలంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక్కడి నుంచి మొర్రాయిపల్లి గ్రామానికి రామయ్య అక్షింతలను భక్తిశ్రద్ధలతో తీసుకెళ్లి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా జై శ్రీరామ్ జై హనుమాన్ జై శ్రీరామ్ అంటూ నినాదాలతో అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో భద్ర పరిచారు. 500 సంవత్సర తరువాత పుణ్యక్షేత్రం అయోధ్య రామ మందిర పునర్ ప్రతిష్ట చేయడం మన జీవితంలో కలిసి వచ్చిన అదృష్టమని గ్రామ ప్రజలు సంతోష పడ్డారు. ఊరేగింపులో సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, మున్నూరు కాపు మండల అధ్యక్షులు మెంగని రాజు, పప్పుల భద్రయ్య, భూపతి రెడ్డి, నరేష్, జనార్ధన్, బాల్ రెడ్డి, మహేందర్, వేణు, సతీష్, రమేష్, భూమి రెడ్డి, గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# ఎఐఎస్‌జిఈఎఫ్ జాతీయ ఉపాధ్యాక్షుడిగా ఎన్నికైన మారం జగదీశ్వర్‌శుభాకాంక్షలు తెలిపిన టిఎన్జీవోలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



టిఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయిన మారం జగదీశ్వర్‌ను అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య,జాతీయ ఉపాధ్యాక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు టిఎన్జీవో జగిత్యాల జిల్లా అధ్యక్షులు భోగ శశిధర్,జిల్లా కార్యదర్శి నాగేంధర్‌రెడ్డి తెలియజేశారు.ఈ సందర్బంగా మారం జగదీశ్వర్ ఎఐఎస్‌జిఈఎఫ్ కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని,ఆదాయ పన్ను పరిమితిని పది లక్షలకు పెంచాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు.

# వెన్నంపల్లిలో విషాదం

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలో ఆర్టీసీ బస్సు డిసిఎంఎస్ వ్యాన్ ఢీకొన్న ప్రమాదంలో కాల్వశ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి గ్రామానికి చెందిన ఈర్ల ప్రేమ్ కుమార్ 26 అనే యువకుడు మృతి చెందిన సంఘటనతో గ్రామంలో విషాదం అలుముకుంది. ప్రేమ్‌కుమార్ నాలుగేళ్లుగా కరీంనగర్‌లో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. విధుల్లో భాగంగా రేగొండ మండలంలో జరిగిన ప్రమాదంలో మృతి చెందడంతో తల్లిదండ్రులు బక్కయ్య భాగ్య రోధనలు మిన్నంటాయి. అందరికంటే చిన్న కుమారుడైన ప్రేమ్‌కుమార్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి.

# వృద్ధులపై దాడులు అమానుషం

## సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్‌కుమార్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



రాష్ట్రంలో వయో వృద్దులపై జరు గుతున్న పాశవిక దాడులు అమానుషమని తెలం గాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసి యేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఆదివారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో వయోవృద్దులపై పాశవిక దాడులు నిరాదరణ,ఆత్మహత్యలు అమానుషం అనే అంశంపై జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆల్‌సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రంలో సదస్సు నిర్వహించారు.

# మెట్‌పల్లి వార్త



# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

మల్లాపూర్ - ప్రభాతవార్త :

గల్ఫ్ దేశంలో ఆనారోగ్యం పాలై గొట్టిపడుత రాజు ఇటీవల స్వదేశానికి తిరిగి రాగా అతడి ఆర్థిక ఇబ్బందులను తెలుసుకున్న లయన్స్‌క్లబ్ సభ్యులు ఆర్థిక సాయంను ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ రిజినియల్ చైర్మెన్ శివ శ్రీనివాస్, క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్, రీజియన్ కార్యదర్శి రుద్ర రాంప్రసాద్, సభ్యులు రామకృష్ణ, మార్గం రాజేశ్వర్, క్యాతం సురేష్‌రెడ్డి, కనుక నరేష్, ధనుష్, లింగస్వామి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయోధ్య రాముడి పూజిత అక్షింతల శోభయాత్ర

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మండలంలోని రామలచ్చక్కపేట గ్రామంలో శ్రీరాముడి అక్షింతలు, సీతారామ ఊరేగింపు శోభయాత్ర శనివారంరాత్రి ఘనంగా నర్విహించారు. ఈ సందర్భంగా హనుమాన్ రామ భక్తులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి నృసింహ స్వామి ఆలయం నుండి ఊరేగింపుగా వెళ్ళి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయోధ్య రాముల వారి గుడి నిర్మాణం, సీతారాముల చరితను తెలిపే డిజె పాటలతో రామనామ స్మరణతో గ్రామంలో వీధి వీధినా శోభయాత్ర నిర్వహించగా భక్తులు నృత్యాలు చేస్తూ గ్రామ ప్రజలు రాముని ఉత్సవ విగ్రహాలను, పూజిత అక్షింతలను దర్శనం చేసుకున్నారు. కాగా గ్రామ శివాలయంలో 108 సార్లు శ్రీరామ శ్రీకృష్ణ పారాయణం, హానుమాన్ చాలీసా పారాయణం చేసి స్వామి వారి ఆశీర్వచనం పొందారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు ఆధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ ఎస్సైగా బాద్యతలు స్వీకరించిన బెల్లం చేరాలు

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బెల్లంచేరాలు ఆదివారం బాద్యతలు స్వీకరించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తిమ్మాపూర్ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే ఎంతటివారైన కఠిన చర్యలు తప్పవని,అసాఘిక కార్య క్రమాలు, జూదం,అక్రమ గంజాయి తదితర వాటిపై ప్రత్యేక దృష్షి సారిస్తామని అన్నారు.

# అతి వేగంతో వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దు

నర్సంపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలో స్థానిక సీఐ రవికుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐలు చరణ్, రాజులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తూ,ద్విచక్ర పై వేళ్లే వాహన దారులకు అవగాహన కల్పిస్తూ అతి వేగంతో వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు.కానిస్టేబుల్‌లు రమేష్, మహేష్, శ్రీనివాస్ మరియు హోంగార్డులు పాల్గొన్నారు.

# మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండల కేంద్రంలో ఆదివారం రోజున ముందస్తు నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాసరి సిరి వైష్ణవ్య చేత కేక్ కట్ చేయించి నాయకులకు, కార్యకర్తలకు తినిపించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ చిగురుమామిడి మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ రాబోవు న్యూ ఇయర్‌లో మండలం సమగ్ర అభివృద్ధి చెందుతుందని, ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురిసి ధాన్య పంటలు విరివిగా పండాలని, రైతులు ఆరోగ్యంగా, ఆర్థికంగా బాగుండి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, జిల్లా అధికార ప్రతినిధులు ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి, దాసరి ప్రవీన్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి, గ్రామశాఖ వంగ కనుకయ్య, నాయకులు పూల లచ్చిరెడ్డి, పోటు మల్లారెడ్డి, కోనేటి రాములు, ఎనగంధుల లక్ష్మన్, కాటం సంపత్‌రెడ్డి, చందబోయిన సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ



**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్నీ కిటకిటలాడాయి. భక్తులు పవిత్ర ధర్మ గుండంలో పుణ్య స్నానాలు ఆచరించి, మొక్కులు చెల్లించుకొని క్యూలైన్‌ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనానికి నాలుగు గంటల సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# వెంకటేశ్వర స్వామికి వైభవంగా పుష్పోత్సవం

**- ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే**



**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారికి పుష్పోత్సవం కార్యక్రమాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంను పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలను పురోహితులు వేదమంత్రోచ్ఛరణాల మధ్య జరిపారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు , మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు దంపతులు ప్రత్యేక పూజలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. కాగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# పార్లమెంట్ తెరపైకి వస్తున్న బిజెపి లింగన్న

**- పెద్దపల్లి పార్లమెంట్‌లో మొదలైన రాజకీయ అలజడి**
**- టిక్కెట్ సాధనకై ఆచితూచి అడుగులు - స్థానికుడిగా దమ్మున్న లీడర్ కాసిపేట**
**- పార్టీ ఆదేశిస్తే రంగంలోకి దిగుతా - పెద్దపల్లి పార్లమెంట్ మొత్తం తిరిగిన అనుభవం**
**- మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** దేశంలో 18వ లోక్ సభ సాధారణ ఎన్నికలకు వివిధ రాజకీయ పార్టీలు సమాయత్తం అవుతున్నట్లు కనిపిస్తుంది. ఈ ఎన్నికల విషయంలో ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల ప్రస్తావన తేవడంతోపాటు ఇప్పటికే రెండు పర్యాయాలు సన్నాహక సమావేశాలు కూడా నిర్వహించారు. అలాగే గత రెండు మూడు రోజుల క్రితం జరిగిన హైదరాబాద్‌లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశానికి భాజాపా అధ్యక్షులు జెపి నడ్డా, మరో ముఖ్య నాయకులు, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా కూడా హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన పార్లమెంట్ సభ్యుల పరిశీలన తదితర అంశాలపై చర్చించడంతోపాటు తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ సీట్లు 17 ఉండగా, అందులో 10 సీట్లు తప్పక గెలవాలని బిజెపి జాతీయ నాయకులు ఆ సమావేశంలో దశ దిశ నిర్దేశించినట్లు తెలిపారు. దీంతో తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన రాజకీయం ప్రారంభమైనట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నారు. అలాగే పార్లమెంట్ ఎన్నికల విషయంలో దూకుడు పెంచిన బిజెపికి ఆయా నియోజక వర్గాలలో టికెట్లు ఆశిస్తున్న ఆశావాహులు సైతం వారి వారి ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.

**పెద్దపల్లి పార్లమెంట్ సీటును ఆశిస్తున్న మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య..**

తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన పెద్దపల్లి పార్లమెంట్ (ఎస్సీ రిజర్వుడు) సీటును మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య ఆశిస్తున్నారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గం రామగుండం అసెంబ్లీ నియోజక వర్గం కేంద్రమైన గోదావరిఖని పట్టణానికి చెందిన కాసిపేట లింగయ్య బాల్యం నుంచి స్వయం సేవక్ సీనియర్ ఆరెస్సెస్ కార్యకర్తగా ఉంటున్నారు. కాశిపేట లింగయ్య ఇప్పటికే భాజాపాలో అనేక హోదాలలో పదవీ బాధ్యతలు నిర్వహించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా, రాష్ట్రంలో కార్యవర్గంలో కూడా కొనసాగారు. 1994వ సంవత్సరంలో అప్పటి మేడారం (ఎస్సీ) నియోజక వర్గంలో ఎమ్మెల్యేగా బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి 13వేల పైచిలుకు ఓట్లు సాధించి దాదాపుగా రెండు దశాబ్దాల క్రితం డిపాజిట్ కూడా పొందిన నాయకునిగా ఏకైక నాయకులుగా నిలిచారు. అదే క్రమంలో 1998లో జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో పెద్దపల్లి పార్లమెంట్ నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి ఆ రోజుల్లో 159960 ఓట్లు పొందారు. ఆ తరువాత కాలంలో తెలంగాణ ఉద్యమ సమయంలో నేరెళ్ల ఎస్సీ రిజర్వుడు నియోజక వర్గం నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా విజయం సాధించాడు. ఆ తరువాత జరిగిన రాజకీయ పరిణామాలలో కొంత కాలంగా బిజెపిలో కొనసాగుతున్నప్పటికీ స్తబ్దతగా ఉంటున్నారు. ఈ సారి జరిగే 18వ లోక్ సభ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేయాలనే సంకల్పంతో ఉన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ భాజాపా అధిష్టానంను మెప్పించి, ఒప్పించి పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేసి గెలవడానికి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. గడిచిన నలభై సంవత్సరాల బిజెపి ఆరెస్సెస్ ప్రముఖుల పరిచయాలతో మరింత చేరువై ఈ సారి పార్లమెంట్ సభ్యుడిగా గెలవాలన్న ఏకైక లక్ష్యంతో అన్ని హంగులు వినియోగించుకోవడం కోసం ఇప్పటికే తన మిత్రులు, శ్రేయోభిలాషులను సంప్రదించి వారి వారి సలహాలు సూచనలు పాటిస్తూ పెద్దపల్లి పార్లమెంట్ బిజెపి టికెట్ కోసం స్థానికుడనని ముందుకు సాగుతున్నారు. అయితే ఈ సారి కాసిపేట లింగయ్య అలియా బిజెపి లింగయ్యకు భాజాపా టికెట్ ఇస్తే అక్కడి ప్రజలందరూ రాజకీయాలకు అతీతంగా మద్దతు ఇస్తుంటారని ఆయన భావిస్తున్నారు. రాజకీయాలలో మారుతున్న పరిణామాల దృష్ట్యా గోదావరిఖని ప్రాంతంలోని నాయకులకు, పార్టీ టికెట్ ఇస్తే ఫలితాలు కూడా అంది పుచ్చుకునే విధంగా ఉంటాయని కూడా పలువురు భావిస్తున్నారు. ఇటీవల కాలంలో ప్రజాస్వామ్య వ్యవస్థ కూడా ప్రజాస్వామ్య వికేంద్రీకరణ చూస్తున్నందు వల్ల రాజకీయ పరిణామాలు కూడా అదేవిధంగా ఉంటాయని పలువురు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

# ఉచిత సేవలు అభినందనీయం

## - ఎమ్మెల్యే డా.సంజయ్

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** నితిన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రజలకు ఉచిత సేవలు, వస్తువులు అందించడం అభినందనీయమని కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ తెలిపారు. మెట్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ కుమారుడు కే.శే. నితిన్ పేరిట గల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు సంక్రాంతి పండుగ పురస్కరించుకుని ఆదివారం నూతన దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణతో కలిసి మున్సిపల్ కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నితిన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మున్సిపల్ కార్మికులకు నూతన వస్త్రాలను పంపిణీ, పేదవారికి ఉచిత కుట్టుమిషన్ శిక్షణ ఇప్పించడం, నిరుపేదలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడం, అలాగే ప్రతినెల పేదవారికి నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం గర్హణీయమని తెలిపారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దసరా పండుగకు ఇవ్వాల్సిన దుస్తుల పంపిణీ ఎన్నికల కోడ్ రావడం వల్ల సంక్రాంతికి మున్సిపల్ కార్మికులకు నూతన దుస్తులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ , డా.ఆనంద్‌బాబు, లంక గంగాధర్, పురుషోత్తం, మొరపు గంగాధర్, మన్నెఖాన్, బంగారుకాళ్ల కిషోర్, బర్ల రమేష్, మార్గం హనుమాండ్లు, ద్యావనపల్లి రాజారాం, ఎనుగందుల శ్రీనివాస్‌గౌడ్, గజం రవి, భీమనాథి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.




వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
జగిత్యాల జిల్లా : గొల్లపల్లి, బీర్‌పూర్, భీమారం
పెద్దపల్లి జిల్లా : ధర్మారం
సిరిసిల్ల జిల్లా : వీర్నపల్లి, బోయినపల్లి
కరీంనగర్ జిల్లా : కరీంనగర్ టౌన్,
కరీంనగర్ క్రైం, హుజూరాబాద్ టౌన్,
హుజూరాబాద్ రూరల్, సైదాపూర్, గన్నేరువరం
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

# కాంగ్రెస్ ప్రభుత్వంలో రెండోసారి గుర్తింపు

**అడ్వకేట్ జనరల్‌గా రేచపల్లి వాసి సుదర్శన్ రెడ్డి నియామకం**

**గతంలో 5 సంవత్సరాలు ఏజిగా చేసిన వైనం**

**జగిత్యాల జిల్లాకు దక్కిన అరుదైన అవకాశం**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహించే అత్యంత కీలకమైన అడ్వకేట్ జనరల్ (ఎజి) పదవికి సీనియర్ న్యాయవాది ఎడమల సుదర్శన్‌రెడ్డి ఎంపికయ్యారు. ఈ నియామకాన్ని గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ శనివారం ఆమోదముద్ర వేశారు. ఆయన అడ్వకేట్ జనరల్ పదవిని చేపట్టడం ఇది రెండోసారి. 2011లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రి అయిన కిరణ్‌కుమార్‌రెడ్డి హయాంలో సుదర్శన్‌రెడ్డి ఈ పదవిని నిర్వహించారు. తెలంగాణ ప్రాంతం నుండి అడ్వకేట్ జనరల్ పదవిని చేపట్టిన తొలి న్యాయవాదిగా సుదర్శ న్‌రెడ్డి పేరుపొం దారు. 2014లో ప్రత్యేక తెలంగాణ ఏర్పడే వరకు ఈ పదవిలో కొనసాగి ఉమ్మడి ఎపి చివరి ఏజిగా గుర్తింపు పొందారు. సుదర్శన్‌రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వం రెండోసారి అడ్వకేట్ జన రల్‌గా నియామకం చేయడం పట్ల జగిత్యాల జిల్లా కాంగ్రెస్ శ్రేణులు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, సిఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఉస్మానియా యూనివర్సీటిలో న్యాయశాస్త్రంలో పట్టా తీసుకున్న సుదర్శన్‌రెడ్డి 1985లో హైదరాబాద్ బార్ కౌన్సిల్‌లో నమోదై న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. సివిల్ క్రిమినల్ కేసుల్లో తన వాదనలు వినిపించి హైకోర్టులో మంచి పేరు సంపాదిం చారు. 2009లో విద్య నుంచి న్యాయశాస్త్ర విద్య వరకు హైదరాబాద్‌లోనే చదివారు. సుదర్శన్‌రెడ్డికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. సుదర్శన్‌రెడ్డి నియామకం పట్ల జగిత్యాల సీనియర్ న్యాయవాదులు బండ భాస్కర్‌రెడ్డి, తాండ్ర సురేంధర్, చంద్రశేఖర్‌రెడ్డి, బెత్తెపు లక్ష్మణ్, బతికెపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభారాణి, జగిత్యాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్‌రెడ్డి, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## ద్విచక్ర వాహనంను ఢీ కొన్న గుర్తు తెలియని వాహనం

**-ఇద్దరికి తీవ్ర గాయాలు...ఒకరి పరిస్థితి విషమం**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మెట్‌పల్లి మండలంలోని మారుతి నగర్ సమీపంలో ఆదివారం రాత్రి ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. ఇట్టి ఘటనలో ద్విచక్ర వాహనంపై ముగ్గురు ప్రయాణించగా...ఇద్దరికి తీవ్ర గాయాలవ్వగా ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. సంఘటన స్థలంలో ప్రమాద బాధితులను స్థానికులు గమనించి మెట్‌పల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాగా బాధితుల వివరాలు తెలియాల్సి ఉంది.

## వరి కోతలు ఆలస్యంతో మిల్లులకు చేరని ధాన్యం

ములుగు, డిసెంబర్ 31, ప్రభాతవార్త :

అకాల వర్షాలు కురిసిన కారణంగా ఈ ఖరీఫ్ సీజన్‌లో వరికోతలు ఆలస్యం కావడంతో రైస్ మిల్లులకు సిఎంఆర్ ధాన్యం ఇప్పుడే మిల్లులకు వస్తుంది. గత 20 రోజుల క్రితం అనుకోకుండా వర్షాలు కురువడంతో వరి పొలాలు తడిచిపోయి భూమి ఆరకపోవడంతో కోతలు ఆలస్యం అయ్యాయి. కోత మిషన్‌ల కొరత కారణంగా సైతం వరి కోతలు ఆలస్యంగా జరుగుతున్నాయి. ములుగు జిల్లాలోని ప్రధాన జలాశయాలైన రామప్ప, లక్నవరం చెరువుల కింద ఇప్పుడిప్పుడే వరి కోతలు ఊపందుకున్నాయి. కోసిన ధాన్యం ఆరబెట్టడంలో వాతావరణ పరిస్థితుల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు చేయాలంటే నిబంధనల ప్రకారం ధాన్యం ఉండాల్సి ఉంది. దీనితో ధాన్యం కొనుగోలు సెంటర్‌ల నుండి రైస్ మిల్లులకు వరి ధాన్యం రావడం ఆలస్యమవుతుంది. ఖరీఫ్ సీజన్‌లో సన్న రకం వరి వంగడాలను రైతులు అధిక మొత్తంలో సాగు చేస్తారు. వరి ధాన్యం దిగుబడి తక్కువగా ఉన్నప్పటికీ అదృష్టవశాత్తు అధిక ధర క్వింటాలుకు రూ. 2300 నుండి రూ. 2500 ల వరకు పలుకుతుండటంతో సన్న రకం ధాన్యం ను రైతులు బయటి వ్యాపారులకు రైస్ కోసం అమ్ముతున్నారు. గత సీజన్‌తో పోలిస్తే ఈ సీజన్‌లో మిల్లర్లకు సరిపడేంత సిఎంఆర్ ధాన్యం రాకపోవచ్చునని మిల్లర్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షాలు, తెగుళ్ల బారిన పడటంతో సన్న రకం, దొడ్డు రకం ధాన్యం దిగుబడి గణనీయంగా పడిపోయింది. ఓ దశలో రైతులు కనీస పెట్టు బడులు రాకపోవచ్చునని ఆందోళన చెందుతున్నారు. కోట్లాది రూపాయలు పెట్టు బడులు పెట్టి రైస్ మిల్లులు ఏర్పాటు చేసుకొని మిల్లింగ్ చేస్తున్న క్రమంలో సిఎంఆర్ మిల్లింగ్‌కు సరిపడా ధాన్యం రాకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మంత్రి సీతక్కకు చందనం మాల

**అందజేసిన జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్**

**కాంగ్రెస్ పార్టీ నాయకులు నాసిరెడ్డి సాంబశివారెడ్డి**

మంగపేట డిశంబర్31, ప్రభాతవార్త



ములుగు జిల్లా కేంద్రంలో మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర పంచాయితీ రాజ్, శిశు సంక్షేమశాఖా మంత్రి సీతక్కను జాతీయ మిర్చి టాస్ క్ ఫోర్స్ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్స ర శుభాకాంక్షలు తెలియజేసి మంత్రి కోసం ప్రత్యేకంగా తయారు చేయించిన చందన హారాన్ని సీతక్కకు బహుకరించారు. అనంతరం శాలువా, పుష్కగుచ్ఛం అందించారు. ఈసందర్బంగా సాంబశివారెడ్డి మాట్లాడుతూ కేరళ రాష్టంలో ప్రాసెస్ చేయబడిన సువాసనలు గల చందన హారాన్ని షీల్డ్ కల్ప, స్వచ్ఛమైన గంధం, నూనె, సుగంధ ధ్రవ్యాల మిశ్రమం జోడించి భారతీయ గ్రామీన హస్త చందన కళాకారులతో ప్రత్యేకంగా తయారు చేసిన సువాసనలు ఎదజల్లుతున్న చందన హారాన్ని తనకు ఇష్టమైన నాయకురాలు సీతక్కకు అందించారు. మంత్రి సీతక్క చందన హార విశేషాలను, స్థానిక సమస్యలను సాంబశివరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేయాలని మంత్రి సీతక్క సాంబశివరెడ్డికి సూచించారు. గతంలో కూడా యాలకులతో కూడిన సుగంధ హారాన్ని, సుగంధ ధ్రవ్యాలను అందించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో వికాస్ అగ్రీ పౌండేషన్ వైస్ చైర్మెన్ పచ్చిపులుసు నరేష్, సీసీ కార్తీక్ తదితరులు పాల్గోన్నారు.

## రేవంత్ రెడ్డి పాలనలో ఇంటికి సంక్షేమ పథకాలు

వెంకటాపూర్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, లక్ష్మీపురం సర్పంచ్ చెన్నోజు సూర్యనారాయణ అన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయ అవరణలో శనివారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని అన్నారు. ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు చేసే దిశగా అధికారులు కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రజలు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి రమేష్, ఏఈఓ జ్యోతిరాణి, ఉపాధ్యాయుడు ఎస్. రమేష్, ఆర్ఐ సిహెచ్. కిరణ్ కుమార్, ఏఎస్ఐ వేణుగోపాల్, జెఎల్ఎం కృష్ణాకర్, ఆశ వర్కర్ రత్నం సుమలత, సిఏ పెరక సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## వృద్ధాశ్రమానికి 25 వేలు అందజేత

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ గుట్టరాజేశ్వర స్వామి గుట్ట ప్రక్కన శివనగర్ కాలనీలో ఉన్న శివగాయత్రి అనాథ వృద్ధాశ్రమానికి రూ. 25 వేలు ఆర్థికసాయం అందజేశారని ఆదివారం ఆశ్రమ నిర్వాహకులు సూరజ్ శివశంకర్ తెలిపారు. ఈ సందర్బంగా దాత వినయ్‌కుమార్ ఆశ్రమాన్ని సందర్శించి, వృద్దుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా దాత మాట్లాడుతూ కొంతమంది కన్నతల్లిదండ్రుల బాగోగులు చూడకుండా పట్టించుకోవడం లేని ఈ రోజుల్లో ఆశ్రమం నిర్వహిస్తున్న శివశంకర్ ధన్యులని అభినందించారు. ఆశ్రమ నిర్వహణకు ఆర్థిక సాయం అందించిన వారందరికీ శివశంకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శీతల, వినోద్‌కుమార్, శ్వేత, శాన్విక, కమల, రాజ్‌కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శం

**జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శమని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పెర్కొన్నారు. జగిత్యాల పట్టణంలో ఆదివారం మహిళలకు చెక్కులు పంపిణీ చేశారు. ఆనంతంరం ఆయన మాట్లాడుతూ అభయహస్తం మెపి సెసోంట ప్రకారం ప్రతి మండలానికి గురుకులం ఏర్పాటు చేయలన్నారు. ఆరు గ్యారంటీలలో యువ వికాసం మరిచారన్నారు. ప్రజా తీర్పును గౌరవిస్తాం అన్నారు. వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాలన్నారు. ప్రోటోకాల్ విషయంలో కక్ష సాధింపు రాజకీయాలు చేయటం తగదన్నారు. రాజకీయాలకు ఆతీతంగా నియోజకవర్గ అభివృద్ది కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నారయణరెడ్డి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎస్‌జీఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడిగా జగదీశ్వర్

**శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీవోస్**

**ములుగు జిల్లా కార్యదర్శి పోలు రాజు**

ములుగు, డిసెంబర్ 31, ప్రభాతవార్త :

అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య (ఏఐఎస్‌జీఈఎఫ్) జాతీయ ఉపాధ్యక్షుడిగా టీఎన్జీవోస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ కలకత్తాలో ఇటీవల జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జాతీయ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన జగదీశ్వర్‌ను జాతీయ సమావేశాలకు హాజరైన ములుగు జిల్లా టీఎన్జీవోస్ ప్రధాన కార్యదర్శి పోలు రాజు శనివారం కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఏఐఎస్‌జీఈఎఫ్ జాతీయ కార్యవర్గ సమావేశాలు డిసెంబర్ 28 నుండి 30 వరకు కోల్‌కత్తాలో జరిగాయి. ఈ సమావేశంలో ములుగు జిల్లా నుండి టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి పోలు రాజు, 33 జిల్లాల రాష్ట్ర సంఘ బాధ్యులు 124 మంది తెలంగాణ ఉద్యోగులు పాల్గొన్నారు.